క్లుప్తంగా

నియామకం



భూపాలపల్లి అర్బన్: తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(టీఎస్‌జేయూ) జిల్లా ఉపాధ్యక్షుడిగా మొహమ్మద్ వలీని నియమించినట్లు యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పావుశెట్టి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎడ్ల సంతోష్, రవీందర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రవీందర్, చంద్రమౌళి, జగన్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు

ములుగు: ఆర్ఆర్ఓ భూ భారతి నూతన చట్టంలో రిజిస్ట్రేషన్‌కు ముందు మ్యాప్ తప్పనిసరిగా చేసి లైసెన్స్‌డ్ సర్వేయర్స్‌కు శాశ్వత ఉపాధి కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సహకరించిన మంత్రి డాక్టర్ ధనసరి సీతక్కకు జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ లైసెన్స్ సర్వేయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాకేంద్రంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 15 సంవత్సరాల నుంచి లైసెన్స్‌డ్ సర్వేయర్స్‌కు గుర్తింపు ఉండాలని పోరాడిన రాష్ట్ర అధ్యక్షుడు వరప్రసాద్‌కు రుణపడి ఉంటామని అన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం సతీశ్, కుమ్మరి వెంకటయ్య, గోగు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



టేకుమట్ల: మండలంలోని రామకిష్టాపూర్(వి) గ్రామానికి చెందిన మోకిడి రాజు భార్య సంధ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. దీంతో రాజు బాల్య మిత్రులు శనివారం పరామర్శించి, మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం రాజు పిల్లల పేరుపై చేసిన రూ.50వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ చెక్కును అందించారు. ఉద్దమారి మహేష్, బండ శ్రీకాంత్, జంగపెల్లి కార్తీక్, తిప్పరవేని యుగేందర్, తిప్పరవేని నాగరాజు, దినేష్, షరీఫ్, యాకూబ్‌పాషా, తిప్పరవేని రాజేందర్, నానవేని రాజు, సల్పాల రాజేందర్, తదితరులు ఉన్నారు.

కాటారంలో..

కాటారం: మహాముత్తారం మండలం ములుగుపల్లికి చెందిన బోనాల సంతోష్ అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు. దీంతో కాటారం స్వర్ణకారుల సంఘం నాయకులు శనివారం ఆస్పత్రికి వెళ్లి బాధిత కుటుంబానికి రూ.6వేల ఆర్థిక సాయం అందజేశారు.

పరామర్శ



టేకుమట్ల: మండలంలోని రామకిష్టాపూర్(వి) గ్రామానికి చెందిన తాపీ మేస్త్రీ నాంపెల్లి మహేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో శనివారం ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ఆస్పత్రిలో ఆయన ఆరోగ్యంపై ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ఆయన వెంట ఆశిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ వెలిశెట్టి సురేష్, విశ్రాంత ఉపాధ్యాయులు పింగిళి నారాయణరెడ్డి ఉన్నారు.

కూలర్లకు ఫుల్ డిమాండ్

- అధిక ఉష్ణోగ్రతలు నమోదు
- ధరలు పెంచి విక్రయిస్తున్న వ్యాపారులు



టేకుమట్లలో ఏర్పాటు చేసిన కూలర్ల దుకాణం

టేకుమట్ల: ఉష్ణోగ్రతలు పెరగడంతో ఎండ తాకిడికి తట్టుకోలేక ప్రతి ఒక్కరూ ఇంటికే పరిమితమవుతున్నారు. ఇంట్లోని ఫ్యాన్లతో ఎండ వేడిమి, ఉక్కపోతకి తట్టుకోలేక కూలర్లు వాడుతున్నారు. చిన్న పిల్లలున్న ఇంట్లో మాత్రం పగలు, రాత్రి అనే తేడా లేకుండా కూలర్లను వినియోగించుకుంటున్నారు. ప్రస్తుతం కూలర్లు లేని వారు కొత్తగా కొనుగోలుకు సిద్ధమవుతున్నారు.

పెరిగిన కూలర్ల ధరలు..

మండలంలోని పదికి పైగా కూలర్ దుకాణాలు ఉన్నాయి. కాగా వారు విచ్చలవిడిగా అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వినియోగదారుల అవకాశమే అదునుగుగా భావిస్తున్న వ్యాపారులు కూలర్ల ధరలు అమాంతం పెంచేస్తున్నారు. ఒక్కో కూలర్ ధర రూ.4500 నుంచి రూ.10,000 వరకు వ్యాపారులు పెంచడంతో చేసేదేంలేక తప్పనిసరి పరిస్థితుల్లో కూలర్లను కొనుగోలు చేస్తూ ఎండ వేడిమి, ఉక్కపోత నుంచి ఉపశమనం పొందుతున్నారు. వేసవి వ్యాపారం వ్యాపారులకు మంచి లాభాలనే తెచ్చి పెడుతుంది కానీ, వినియోగదారుల జేబులకు మాత్రం చిల్లు పడుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలర్ల ధరను పరిమితిలో ఉంచాలని వ్యాపారస్తులను కోరుతున్నారు.

ఎక్కువ ధర చెబుతున్నారు..



ఎండలు పెరిగిపోవడంతో వేడి గాలి, ఉక్కపోత మొదలైంది. మా పిల్లలు వేసవి సెలవులకు ఇంటికి వచ్చే వరకు కూలర్ కొనాలని అనుకుంటున్నా. కానీ ఎక్కువ ధర చెబుతున్నారు. ఒక్కో కూలర్ రూ.6వేల నుంచి పైకే ధర చెప్తున్నారు. కానీ తప్పనిసరిగా కొనాలి. ధర కాస్త తగ్గిస్తే అందరికి అనుకూలంగా ఉంటుంది.

– కొలుగూరి సదానందం, టేకుమట్ల

ముస్తాబైన రామాలయాలు



రామాలయంలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు

రేగొండ(కొత్తపల్లిగోరి): శ్రీరామనవమిని పురస్కరించుకుని మండలంలోని ఆలయాలు నేడు (ఆదివారం) సీతారాముల కల్యాణం కోసం ముస్తాబయ్యాయి. శనివారం ఆలయ కమిటీల ఆధ్వర్యంలో రామాలయాలను విద్యుత్ దీపాలతో పాటు, చలువ పందిర్లతో సిద్ధం చేశారు. మండలంలోని రూపిరెడ్డిపల్లి, కొత్తపల్లిగోరి, నిజాంపల్లి, రావులపల్లి, గూడెపల్లి, భాగిర్తిపేట,జూబ్లీనగర్ గ్రామాలలోని రామాలయాలలో సీతారాముల కల్యాణానికి ఏర్పాట్లు చేశారు. వేసవి తీవ్రత పెరిగినందున భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. కల్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

గోవిందరావుపేట: వర్షాలతో మండలంలో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి అన్నారు. పస్రాలోని పార్టీ కార్యాలయంలో శనివారం గుండు రామస్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మల్లారెడ్డి హాజరై మాట్లాడారు. మండలంలోని గాంధీనగర్, మొద్దులగూడెం, అమృతండా, చంద్రుతండా, బాలాజీ నగర్, లక్ష్మీపురం, కర్లపల్లి, గోవిందరావుపేట, చల్వాయి, దుంపెల్లిగూడెం, బుస్సాపూర్ గ్రామాల్లో గుండ్లవాగు, లక్నవరం ప్రాజెక్ట్ కింద వేసిన వరి పూర్తిగా నేల కొరిగాయన్నారు. పొట్టకొచ్చిన పంటలు వర్షంతో పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. ఒక్కొక్క ఎకరానికి రూ.30 నుంచి 40 వేల వరకు రైతులు పెట్టుబడి పెట్టారని తెలిపారు. నాయకులు సూర్యనారాయణ, మహేష్, నాగరాజు, ఉపేంద్రచారి, సారయ్య, ఐలయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మధువంశీకృష్ణ

చిట్యాల: క్రీడల్లో గెలుపోటములు సహజమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆవరణంలో సీసీపీఎల్–3 జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో ఓటమి చెందిన క్రీడాకారులు మరోసారి గెలిచేందుకు కష్టపడాలని అన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రోత్సాహంతో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. మొదటి బహుమతి రూ.లక్ష, రెండవ బహుమతి రూ.50వేలు ప్రదానం చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుకల రాయకొమురు, గంగాదరి రవీందర్, కొత్తపెల్లి రాము, సీసీపీఎల్–3 నిర్వాహకులు ఇరుకులపాటి వినయ్‌కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

మోదీ హయాంలో దేశం అగ్రగామి

- బీజేపీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు సునీల్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సునీల్‌రెడ్డి

కాటారం: ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తుందని బీజేపీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రపంచ దేశాలతో పోటీపడుతూ భారత దేశాన్ని మూడో స్థానంలో నిలిపిన ఘనత ప్రధాని మోదీకి దక్కుతుందన్నారు. భారతదేశ రాజ్యాంగాన్ని అనుసరిస్తూ భవిష్యత్ తరాలు సైతం తలెత్తుకునే విధంగా నిబద్ధతతో బీజేపీ, నరేంద్రమోదీ దేశాన్ని పాలిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా దేశ ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా అనేక పథకాలకు బీజేపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు సన్నబియ్యం అందజేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం తాము అందజేస్తున్నట్లు చెప్పుకుంటూ హంగూ ఆర్భాటాలు చేయడం హాస్యాస్పదకం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతున్న శ్రీధర్‌బాబు అబద్ధాల మాటలు, మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు పాగె రంజిత్‌కుమార్, మేడిపల్లి పూర్ణచందర్, రాంశెట్టి మనోజ్, బండ శ్రీకాంత్, బొమ్మన భాస్కర్‌రెడ్డి, దుర్గం తిరుపతి, పిలుమర్రి సంపత్, బండం మల్లారెడ్డి, ఆత్మకూరి స్వామియాద్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పాదయాత్ర



కాళేశ్వరం: పాదయాత్రలో పాల్గొన్న నాయకులు

భూపాలపల్లి రూరల్: కేంద్రంలో బీజేపీ రాజ్యాంగ ఉల్లంఘునకు పాల్పడుతూ, మహనీయులను కించ పరుస్తున్నారని ఆరోపిస్తూ... భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాసీంపల్లి గ్రామంలో చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర శనివారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. పార్టీ పట్టణ అధ్యక్షుడు దేవన్, నాయకులు జోగుల సమ్మయ్య, పెరుమాండ్ల తిరుపతి, రవీందర్ గౌడ్, కురిమిళ్ల రజిత శ్రీను, తాటి అశోక్, శ్యామ్, స్వామి, బండారి రవీందర్, నాగపురి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం, కన్నెపల్లి గ్రామాల్లో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ అభియాన్ సందేశాన్ని గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు శనివారం వివరించారు. గ్రామాల్లో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాదయాత్రతో తిరుగుతూ సందేశాన్ని ప్రజలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, మండల పార్టీ అధ్యక్షుడు అక్బర్‌ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతి, మాజీ ఎంపీపీలు సత్తమ్మ, రాణిబాయి,మాజీ ఎంపీటీసీ మమత, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు లేతకరి రాజబాపు, అశోక్, శకీల్, జానీ, అరుణ్, సారయ్య, తాజ్, వామన్‌రావు, లక్ష్మణ్, సడువలి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి అర్బన్: జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



కాటారం: జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమర యోధుడు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయల్లో, పలు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. దేశానికి జగ్జీవన్‌రామ్ అందించిన సేవలను కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



చిట్యాల: జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



టేకుమట్ల: అంగన్‌వాడీ కేంద్రంలో..



రామకిష్టాపూర్(టి)లో..



కాళేశ్వరం: కేక్ కట్ చేస్తున్న నాయకులు



మల్హర్: జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



రేగొండలో..

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కాటారం: మండలంలోని బయ్యారం క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాటారం మండల కేంద్రానికి చెందిన పస్తం ఉప్పలయ్య వంట సామాగ్రి విక్రయిస్తుంటాడు. ఈ క్రమంలో ఉప్పలయ్య(60) శనివారం ద్విచక్ర వాహనంపై కొత్తపల్లికి వెళ్లి వస్తుండగా జాతీయ రహదారిపై బయ్యారం క్రాస్ సమీపంలో హనుమకొండ నుంచి కాటారం వైపుగా వస్తున్న కారు వెనక నుంచి ఢీకొట్టింది. దీంతో ఉప్పలయ్య తలకు తీవ్ర గాయాలవగా స్థానికులు పోలీసులకు, 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి భూపాలపల్లి ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఒకరికి తీవ్రగాయాలు

మండంలోని మంథని రహదారిపై శంకరాంపల్లి వద్ద శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయిన సంఘటనలో మల్హర్ మండలం కేసరాంపల్లికి చెందిన బొమ్మన నరేందర్‌రెడ్డి తలకు తీవ్రగాయమైంది. నరేందర్‌రెడ్డిని చికిత్స నిమిత్తం వరంగల్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

కారుబోల్తా.. నలుగురికి తీవ్రగాయాలు



మహాముత్తారం మండలం యామన్‌పల్లి సమీపంలో మేడారం వెళ్లే రోడ్డుపై శనివారం తెల్లవారుజామున కారు అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకుపోయిన సంఘటనలో నలుగురు తీవ్ర గాయాల పాలయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గోదావరిఖనికి చెందిన విజయ్‌కుమార్, అశోక్, శేఖర్, రాంరెడ్డి కారులో మేడారం వెళ్తున్నారు. యామన్‌పల్లి మలుపు వద్ద కారు అదుపుతప్పి రోడ్డు పక్కకి దూసుకుపోయింది. ఒక్కసారిగా కారు దూసుకుపోయి మట్టి కుప్పను ఢీ కొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108కి సమాచారం అందించగా చికిత్స నిమిత్తం భూపాలపల్లి ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి తరలించారు. అందులో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

నేత్రదానం

రేగొండ: మండలంలోని రూపిరెడ్డిపల్లికి చెందిన మల్లమ్మ (65) అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. కాగా వారి కుటుంబ సభ్యులు నేత్రదానం చేయడానికి అంగీకరించడంతో వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల ఎల్వీ ప్రసాద్ నేత్ర సేకరణ టెక్నీషియన్ లక్ష్మణ్ నేత్రాలను సేకరించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్లమ్మ రెటీనాలతో ఇద్దరికీ చూపు వస్తుందని తెలిపారు. నేత్ర అవయవ దాతల అసోసియేషన్ వరంగల్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ దేశానికే ఆదర్శం



భూపాలపల్లి రూరల్: బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు



రేగొండ: బియ్యం పంపిణీ చేస్తున్న మనోహర్ రావు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్: దేశంలోనే ఆదర్శనీయ పథకం.. సన్న బియ్యం పంపిణీ అని ఎమ్మెల్యే సత్యనారాయణరావు అన్నారు. శనివారం సాయంత్రం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 9, 10వ వార్డులైన పుల్లూరురామయ్యపల్లిలో ఎమ్మెల్యే రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేసి మాట్లాడారు. దొడ్డు బియ్యం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడంతోపాటు, పేదలకు సన్న బియ్యం అందించాలనే ఆలోచనతో ప్రజాప్రభుత్వం ఉందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పారదర్శక పాలన అందిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 26వన భూపాలపల్లిలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మల్హర్‌లో..

మల్హర్: నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీసెల్ చైర్మన్ దండు రమేశ్ అన్నారు. శనివారం మండలంలోని తాడిచర్ల రేషన్ డీలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రమేశ్ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య, ప్యాక్స్ డైరెక్టర్ తిరుపతి రావు, అశోక్ రావు, తిర్రి సమ్మయ్య, ఇందారపు చంద్రయ్య, కుంట సదానందం, ఆకుల శ్రీనివాస్, రావుల ఆంజనేయులు, రాజు, ఉదయ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రేగొండ: మండలంలోని నారాయణపూరం గ్రామంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు మనోహర్‌రావు శనివారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు బొజ్జం రవి, మండల యూత్ అధ్యక్షుడు కోయిల క్రాంతి, గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్తకొండ సమ్మయ్య పాల్గొన్నారు.

గుడుంబా కట్టడికి ప్రత్యేక చర్యలు

కాటారం: కాటారం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల కాటారం, మహాముత్తారం, మహదేవపూర్, మల్హర్, పలిమెల మండలాల్లో గుడుంబా తయారీ, రవాణా కట్టడికి పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు ఎక్సైజ్ ఇన్‌చార్జ్ సీఐ బాదావత్ కిష్టయ్య తెలిపారు. మండల కేంద్రంలో ఎక్సైజ్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుడుంబా తయారీకి వినియోగించే ముడిసరుకుల సేకరణ, రవాణా, అమ్మకాలపై నిఘా ఉంచి నియంత్రిస్తున్నట్లు తెలిపారు. గుడుంబా నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు.